Lady Chum

మీరు రోజంతా ఉతకాల్సిన
బట్టల్ని నాలుగు నిముషాల్లో
ఉతికేస్తుంది

లేడిచమ్ వాషింగ్ మెషిన్




మార్కెటెడ్ బై:
స్పెక్ట్రమ్ ఎలెక్ట్రానిక్స్
రామమందిరం వీధి,
విజయవాడ – 2, ఫోన్: 64015

# ● కొత్త రచయితలు

# ఆ కళ్ళు

''ఏక్ బార్ చాయ్ లావో'' విసుగ్గా చూస్తున్న వెయిటర్‌తో అన్నాను.

నలభై నిముషాల నిరీక్షణ కనిపించే ప్రతి అమ్మాయిలోనూ శ్రీవాణి పోలికలు చూపిస్తోంది. శ్రీవాణి...

టేబుల్ మీద ఈగలు నా మెదడులో ఆలోచనల్లా... వారించినా వాలుతున్నాయ్.

మూడేళ్ళ క్రితం ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్లో వుండగా చూసానామెను మొదటిసారి. వల్నెరబులిటీ అందం కంటే ఎంత బలమైనదో ఆ రోజు తెలుసుకున్నాను. ఆ కళ్ళు... ఎంతో అమాయకంగా... ఆ రోజే లోకాన్ని చూస్తున్నట్టు...

ఆమెను పరిచయం చేసుకోవడానికి చిల్లర లేదన్న ఓ సిటీ బస్ కండక్టర్ కారణమని తెలుసు కానీ, అది పెరగడానికి నా చదువు కారకమని అప్పుడు నాకు తెలీదు. అందుకే ఓ సాయంత్రం అన్నానామెతో.

''ఓ మాట అంటే నీక్కోపం రాదుగా?''

''ఏంటది?''

''పిల్లలమర్రి పినవీరభద్రుడు అన్న మాట నాకూ అనాలనిపిస్తోంది''

తెలుగు సాహిత్య పరిజ్ఞానం ఆమె బుగ్గల్ని ఎరుపెక్కించింది. అఫ్‌కోర్స్... దానిక్కారణం రక్తం అని సైన్స్ చెపుతుంది. అది వేరే విషయం. ఏదేమైనా సిగ్గుపడ్డం తెలియని 'మెటీరియల్ గర్ల్స్' ఎంత దురదృష్టవంతులో అప్పుడు తెలుసుకున్నా! ''తమరు 'రాజు' అవ్వాలంటే ముందు మీకు ఉద్యోగం రావాలి!'' తలొంచుకునే అంది.

ఆ కళ్ళు... ఎంతో అమాయకంగా... ఎన్నో ఆశలతో...

ఇంజనీరింగ్ మీద సమాజంలో వున్న క్రేజ్ ఎంత ఎండమావో ఆమెకు తెలియజెయ్యడానికి; మానవ సంబంధాల గురించి కారల్ మార్క్స్ చెప్పింది ఎంత పచ్చి నిజమో నాకు చెప్పడానికీ, తర్వాత మూడేళ్ళు చాలా కృషి చేశాయి. ఫలితంగా ఇదివరకు కలిసి సిన్మాలకు వెళ్ళేవాళ్ళం.

ఇప్పుడు; వెళ్ళి కలుస్తున్నాం, కాకతాళీయంగా... ఆ రోజు అదే జరిగింది.

దాదాపు నాలుగు నెలల క్రితం.....

చాలా విచిత్రంగా శ్రీవాణి పక్క సీట్లో ఓ యువకుడు వుండడం నన్ను 'షాక్' చెయ్యలేదు!!

చాలా మంది మగాళ్ళు చేసే పొరపాటే చేశాను నేను.

మర్నాడు అడిగాను ఫోన్ చేసి, తన పక్క సీటు నింపిందెవరని.

''అతను మా కజిన్... పాపం బి.ఎ. చేసి

## లవ్ స్టోరీ

ఆరేళ్ళయినా ఉద్యోగం రాలేదు. బ్యాంక్ పి.ఒ. ఎగ్జామ్ రాయడానికి వచ్చి మా ఇంట్లో దిగాడు...''

ఓ క్షణం తర్వాత వినిపించింది.

''నన్ను స్వంత చెల్లిలా చూసుకుంటున్నాడు చిన్నప్పట్నుంచీ...''

వింటున్న నాలో ఓ కోర్కె కలిగింది, ఎందుకో అర్జంటుగా ఆమె కళ్ళలోకి చూడాలని...

ఈగలు ఎగిరిపోయాయి టీ రావడంతో.

'టీ' సిప్ చేస్తూ, టేబుల్ మీద వున్న పేపర్ యథాలాపంగా తిరగేయసాగేను. ఓ మూల బి.ఎస్.ఆర్.బి. వారి పి.ఒ. ఇంటర్వ్యూ ఫలితాలు ప్రకటించారు.

నా అరవై రెండు కేజీల శరీరాన్ని అక్కడ వుంచడం వృథా అనుకుంటూండగా వచ్చిందామె.

''సారీ... లేటయ్యింది!''

''నెవర్ మైండ్... నాకు వేరే పనేం లేదుగా!''

"ఆ కం(ట్రాక్టర్ దగ్గర బోడి ఆర్ౌంద లకు చేస్తున్నావ్‌గా పని" ఆ గొంతులో కోపం వుంటే ఎంత బావుండేది? ఎగతాళి వుంది!!

"ఇంతకూ ఏదో ముఖ్య విషయం చెప్తానని అన్నావ్... అదే ఫోన్‌లో! ఏంటది?"

ఓ క్షణం ఆమె మాట్లాడక పోవడంతో ఏర్పడ్డ నిశ్శబ్దంలో నా గుండె చప్పుడు ఆమెకు వినిపిస్తుందేమో అని భయపడ్డాను.

"పెళ్ళి విషయం... 'నా' పెళ్ళి విషయం!"

నా???

నా!!!

నో!!!

"వాణీ! 'మ' మర్చిపోయినట్టున్నావ్?"

"లేదు. నన్ను క్షమించు రవీ! నిన్ను చేసుకుంటే మా నాన్న వురేసుకుంటానన్నారు... అందుకని..."

"అందుకని?"

"అందుకని... నాన్న చెప్పినట్టు మా కజిన్‌ను చేసుకోవాలనుకుంటున్నా!"

నాన్న నన్ను వద్దన్నట్టు అన్నది ఇందాక??

"కం(గాట్స్!"

"ఇష్టం లేని పెళ్ళి చేసుకుంటున్నందుకా?"

'విషయం' అర్థం చేసుకోడానికి పెద్ద తెలివితేటలు అక్కర్లేదు. 'సామాజిక స్పృహ' వుంటే చాలు!!

"అందుక్కాదు. మీ కజిన్‌కు.. అదే మీ వుడ్-బికి. బ్యాంక్ ఆఫీసర్ ఉద్యోగం వచ్చినందుకు!" కసిగా, పచ్చిగా చెప్పాను.

"ఠప్" మంటూ దూరంగా ఓ గాజు గ్లాసు కిందపడి పగిలిపోయింది.

"వస్తాను... ఐ మీన్ వెళ్తున్నాను" కదిలిందామె.

"బై ది బై... సివిల్ సర్వీసెస్ మీ వాళ్ళు ఎవరైనా రాస్తున్నారా?" అడిగా సాడిస్టిక్‌గా.

"లేదు... ఏం?"

"ఐతే మీ పెళ్ళి జరుగుతుంది!" ఆమె కళ్ళలోకి చూస్తూ చెప్పాను.



ఆ కళ్ళు... ఎంతో అమాయకంగా... అప్పుడే (ప్రపంచాన్ని చూస్తున్నట్టు... అసలు (ప్రపంచాన్ని నాకు చూపించిన కళ్ళు...

రచయితగా ఓ మాట. మీకు 'సామాజిక స్పృహ' వుంటే రవిని, తర్వాత ఎప్పుడో, వాణి భర్త కలిస్తే వాణీ ఇలా పరిచయం చేస్తుందని తేలిగ్గా వూహించగలరు.

"ఇతను రవీం(ద... బి.టెక్. చేసి నాలుగేళ్ళయినా ఉద్యోగం రాకపోతే కాం(ట్రాక్టర్ దగ్గర చేరాడు... చాలా మంచివాడు... నన్ను స్వంత..."

*


<u>రచయిత చిరునామా:</u>

ఎస్.డి. గిరి

లెక్చరర్ ఇన్ ఎల(క్ట్రానిక్స్

గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఫర్ ఉమెన్

ఎల(క్ట్రానిక్స్ వింగ్

శంకరాపురం

కడప - 516 001.



కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్